# నాగులుగాడు

రచన :
శ్రీ గోకుల జగన్నాధరావు.

ఆఫీసవగానే సైకిలెక్కాను. వాచ్‌లో టైము నాలుగు దాటుతోంది. రోడ్డుమీద జనం సంచారం చాలా ఎక్కువగావుంది. ఆ రోజు నాకెందుకో అంత తృప్తిగా గడవలేదా రోజు. ట్రాన్స్‌ఫర్ ఆర్డర్సు వచ్చిన దగ్గరనుంచీ అట్లాగేవుంది నాకు. మూడు సంవత్సరాలుగా ఆ వూరిలో వుంటున్న నాకు ఎంతో ఆనందంగా గడచిపోయినయ్ రోజులు.

నేను ఉద్యోగంలో చేరి చాలా చాలా వూళ్లు తిరిగాను కాని ఆ వూరు వాతావరణం నన్నెంతగానో ఆకర్షించింది. నాకే కాదు నా లాంటి వుద్యోగస్తులకు ఆవూరు విడిచిపోవాలంటే కొంత బాధగానే వుంటుంది.

ఆలోచిస్తూనే సుబ్బారావు సైకిలు షాప్ దగ్గరికి చేరాను. ఖాళీవున్న టైముల్లో అక్కడకు వెళ్ళి కూర్చోవటం నాకు పరిపాటయిందే మూడు సంవత్సరాలుగా. నా ఒక్కడికేకాదు, నా లాంటి చాలామందికది అలవాటు.

---

కళ్ళు బైర్లుకమ్మినట్లయినాయి ఒక్కసారి సుధాకర్‌కు ఎంత మోసం? లోపలికి వెళ్ళినవాడు వైకైనారాలేదు ఎంతపకబంధీగా చేశాడు. సుధాకర్‌కు నోట మాటరాలేదు. ఇంటి ఖర్చులకోసమని అప్పుచేసిన 30 రూపాయిలు ఆఖర్కి ఇలా తగులడ్డాయి. దరిద్రపు గొడ్డువాడికి దడిలోకి వెళ్ళినా వడిగళ్ళవాన అంటూ వాపోతూ హోటల్ బైటికి నడిచాడు సుధాకర్. మరునాడు ఆఫీసులో సంపత్‌కుమార్ తనకు "అనంత్" అనేవాళ్ళెవరూ స్నేహితులు లేరని చెప్పినపుడు చిరుమందహాసంతో దగాచేసిన జపాన్ చీరని తలంచుకుంటుతనకుడి చేతి వ్రేళ్ళతో నుదిటి మీదకొట్టుకున్నాడు, పాపం సుధాకర్ అనబడే మధ్యతరగతి మానవుడు.

సుబ్బారావు వ్యక్తిత్వం తెలుసుకున్న ప్రతిమనిషి, పని వున్నా లేకపోయినా ఏదో టైములో అక్కడకు వెళ్ళి కాసేపు గడుపుతుంటారు. రకరకాల మనుషులు చాలా చాలా మంది వస్తూంటారక్కడికి అందుకా ఆషాప్ అవూరికే టాప్. సుబ్బారావుని ఎరగని వ్యక్తి లేడా వూరిలో. నాకుమట్టుకు అతనంటే మొదటినుంచి చిన్న అభిమానం ప్రబలింది.

ఎదుటి వ్యక్తికి అన్యాయం జరుగుతుంటే అది తనకే జరుగుతున్నట్లుగా ఫీలవుతాడు సుబ్బారావు.

నన్ను చూస్తూనే అప్రయత్నంగా చిరునవ్వు లొలకపోసాడు సుబ్బారావు. "రండి రాజుగారు!" అంటూ. నేను సైకిలు దిగి వెళ్ళి అక్కడ ఖాళీగా వున్న కూర్చీ అచేతనంగా ఆశీనుణ్ణయ్యాను.

"ఏమిటండి రాజుగారు! ఈరోజనోలాగున్నారు"

"ఏమిలేదు మీ వూరు విడిచి దూరంగా పోవాల్సి వస్తోందని ఏదోలావుంది"

"అంటే ట్రాన్స్‌ఫర్ అన్నమాట" విస్మయంగా అడిగాడు సుబ్బారావు.

"అవును"

"ఏవూరు?"

"విజయవాడ"

"అయితే మావూరొహ మంచి మనిషిని విడుచుకొంటోందన్నమాట"

"ఏది తప్పినా యిది తప్పదుగా. ప్రభుత్వం ఎక్కడికి పొమ్మంటే అక్కడకి పోవాలి" అన్నాను. మాయిద్దరి మధ్యా కాస్సేపు మాటల్లేవు.

"హలో రాజుగారు నమస్కారం" అప్పుడే అక్కడకు వచ్చిన వెంకటేశ్వరరావు పలుకరించాడు.

ఆ షాప్ దగ్గరకు తరచూ వస్తూంటే వాళ్ళలో ఇతనొకడు.

"నమస్కారమండి" అంటూనే నా ట్రాన్స్ఫర్ గురించి చెప్పానతనితో.

"అయితే మీరుకూడా వెళ్ళిపోతున్నారా మాకు దూరంగా" కొంచెం నొచ్చుకుంటున్నట్లుగా అని నా ప్రక్కనే ఖాళీవున్న కుర్చీలో చతికిల బడ్డాడు. ఆ తరవాత ఏదో లోకాభిరామాయణంలో పడ్డాం యిద్దరం కలసి.

ఇంతలో అక్కడ రణగోల బయలుదేరింది.

షాప్ లో పనిచేసే నాగులుగాడు, ప్రక్క కిళ్ళీకొట్టు అప్పారావుతో వాదన మొదలెట్టాడు. రోజూ వాడికిది మామూలే. అసలు వాణ్ణి ఏమనుకోవాలో అర్థంకాదు. 'మైండ్ లెస్' అనుకోవటం కద్దు, తెలియని వాళ్ళయితే కాని అట్లాంటిదేం కాదు. వాడిదో తత్వం. ప్రపంచ జ్ఞానం తెలీదు బొత్తిగా మనిషయితే పెరిగాడు. బుద్ధి మాత్రం పెరగలేదు. అందులోనూ పరమనత్తొకటి వాడికి. ఒకమాట చెప్పాలంటే పక్కా పదినిమిషాలు పడుతుంది. ఓవిధంగా వాడా షాప్ కి నిండుదనం అనవచ్చు. అక్కడకు వచ్చే కస్టమర్స్ కి వుబుసుపోతుంది. ఆ వచ్చిన వాళ్ళ మీదకూడా వాడి పిచ్చి ప్రభావం చూపిస్తాడు. ఒకవేళ ఎవరయినా ఏదయినా అంటే అది హాస్యం అనుకోడు, నిజమని నమ్ముతాడు. అట్లాగే పౌరం కూడా పదిపాళ్ళెక్కువే వాడిలో. అస్తమానూ ఏదో విషయంపై అప్పారావుతో వాదన పడుతుంటాడు. అప్పారావు వీడిపై ఏదో చలోక్తి విసురుతాడు. వీడేమో ఏ రెంచావో విసరటానికి తయారవుతాడు.

"అబ్బబ్బ! ఇక చాలించండిరా మీ వాదన ... వెధవకి పౌరుష మంటే వుందికాని, పనిమాత్రం శూన్యం" సుబ్బారావు కోపంగా విసుక్కోవటంతో వాడు వాదన మాని వచ్చాడు.

ఆ తరువాత సుబ్బారావు పని ముగించుకొని మాతో పాటు బాతాఖానీలోకి దిగాడు. అట్లా మాటల సందర్భంలో అన్నాడు సుబ్బారావు —

"బాబు వెంకటేశ్వరరావు గారు! మన నాగరాజులో మార్పు ఎప్పుడొస్తుందంటారు? ఎప్పుడు మంచి ప్రయోజకుడవుతాడో కాస్త వాడి హస్తవాసి చూసి చెప్పండి" అని. వెంకటేశ్వరరావు గారికి జ్యోతిష్యం చెప్పటంలో కాస్త ప్రావీణత వుంది. అందుకే అట్లా అడిగాడు సుబ్బారావు.

"ఏంరా నాగులు! నీకు చెయ్యి చూసి జాతకం చెప్పమంటావా!" అన్నాడు వెంకటేశ్వరరావు.

"నా....నా.... అ.... అ_" ఇక మాట రాలేదు వాడికి, అందరం నవ్వుకున్నాం.

"పరవాలేదురా అబ్బాయ్! నువ్వు మంచి ప్రయోజకుడివవుతావ్. శోభన్ బాబంత పేరు ప్రఖ్యాతులు ఆర్జిస్తావ్ ..."

"శో ... శోబనూ వొద్దూ ... ఏమీ వద్దు"

"ఆ చెయ్యి యిట్లా యివ్వరా" అని వెంకటేశ్వరరావు వాడి చెయ్యి చూడటం మొదలెట్టాడు. ఏం చెబుతాడో అన్న ఆశక్తితో అటే చూడసాగాం అందరం. ఇంతలో నాగులుగాడి ఫ్రెండ్ అప్పారావుకూడా అక్కడకువచ్చాడు.

"సుబ్బారావుగారు!! మీ వాడిది బ్రహ్మాండమయిన హేండండి. మనదేశం మొత్తం మీదే వుండదేమో?" అన్నాడు వెంకటేశ్వరరావ్ లేచి నిలబడుతూ.

"అంత మంచిదన్నమాట" ఆశ్చర్యంగా అడిగాడు సుబ్బారావు.

"ఆఁ! ఆఁ! కోతిదీ వీడిదీ ఒకటే తేడాలేకుండా" అనేసి నవ్వి పనివుందంటూ వెళ్ళిపోయాడు వెంకటేశ్వరరావు. ఆ మాట విన్న మాకు పొట్టలు చెక్కలయ్యాయి

అనటంలో అతిశయోక్తి లేదు. అరగంట వరకూ తేరుకోలేకపోయాం. ఇక అప్పారావందుకున్నాడు.

రాజాగారు! నేముందే చెప్పాగదండి. వీడిలో కోతికున్న లక్షణాలన్నీవున్నాయని. వీడసలు కోతయి వానరసైన్యంలో పుట్టవలసింది. పొరపాటున మనిషై మానవుల్లో పుట్టేసాడు అన్నాడు. మళ్ళీ నవ్వు. నిజమే మరి! ఒకా విధంగా వాడిచూపు కోతి పైపే. చేతులయితేనేం కాళ్లయితేనేం. అంతా అదే మాదిరి.

"ఎ ... ఎ... ఎవడ్రా కో ... తి నువ్వే కోతి నీ ... నీ బాబు కోతి ... నీ నీ ..."

కోతనక పోతే గాడిదంటారేమిట్రా! తమరికున్న లక్షణాలన్నీ అదేగా"

నాగులుగారు శాస్త్రేవు పరమ భూతులు విసిరాడు అప్పారావుపై.

"సుబ్బారావుగారు! మనకోతిగాడికి, రామా ఆంజనేయ యుద్ధంలో అంజనేయుడి ప్రక్కన నటించే ఛాన్సొస్తే చక్కగానే చురుగ్గా నటించగలడు. మేకప్ కూడా అంతగా అవసరం వుండదు. అందునా మనిషి మొంచి ఎర్రగా బుర్రగా కోతికి మల్లేవున్నాడొకటి. యింకేం తేడాలేకుండా నటించగలడని నా నమ్మకం_" అన్నాడప్పారావు గల గలా నవ్వేలా. ఎంత ఆదుపులో వుంచుకుందామన్నా వుండనంటోంది పాడు నవ్వు. పాపంత నవ్వులతో నిండిపోయింది అట్లా నవ్వి చాలా సేపటివరకూ, పక్కలు పీకేవరకూ.

నాగులుగాడు చూసాడో చూపు.

అది అచ్చం కోతిలాగేవుంది.

కాస్త పౌరుశంగా కూడా వుందా చూపు.

ఆకరు సారిగా చూసాడో పిచ్చి చూపు.

కోపంగా చూసాడప్పారావ్వేపు.

నవ్వుతూ చూసాడప్పారావు నాగులువేపు.

ఫలితంగా వచ్చిందో యినపరెంచీ. అంతే పడ్డాడు నేల పైదప్పారావు.

తృటిలో జనం బిలబిలమంటూ పోగయ్యారక్కడకి చేసిన నిర్వాకానికి నిర్లిప్తంగా నిలబడి, చూసాడంద రేవు కోతిచూపు నాగులుగాడు అదోవింత చూపు.

ఆలస్యం చేయకుండా అప్పారావుని తీసుకెళ్ళాం హాస్పటల్‌కి.

★ ★ ★

"హలో సుబ్బారావుగారు!" అంటూ అడుగుపెట్టాడు పాత్ర దగర.

"ఓ రాజుగారా!? రండి ఎప్పుడొచ్చారు వూరు నుంచి?"

"ఈ వుదయం"

"అక్కడ జాయనయిపోయేరా?"

"ఆఁ!"

"ఫేమలీని తీసుకెళ్ళటానికి వచ్చారా"

"అవును"

"అయితే ఈవూరుతో, అట్లాగే ఈ బంధం తెగిపోయిందన్నమాట" పలితంగా నవ్వి వూరుకున్నాను.

"అవునూ, ఇంతకూ అప్పారావు సంగతేమయింది? కోలుకున్నాడా? కిళ్ళీ కొట్టుకూడా విప్పినట్లులేదు!" అడిగాను, నా కంఠంలో ఆతృత వెల్లడవుతోంది.

"అవును మీకీ విషయం తెలీదుకదూ? మీరు వెళ్ళిపోయిన మరుచటిరోజు శాశ్వతంగా కన్నుమూసాడప్పారావు" అని చెప్పటంలో మరీ కవళికలు మారినయ్ సుబ్బారావుకు.

"వ్వాట్!! అనుకున్నంతా అయ్యిందా?" భృకుటి ముడి వేసాన్నేను చాలసేపు యిద్దరం మౌనంగా వుండిపోయాం.

"మరి వీడేడి నాగులుగాడు?" మళ్ళీ నేనే ప్రశ్నించాను.

"పోలీసులు పట్టుకెళ్ళారు" అన్నాడు సుబ్బారావు. నిర్ఘాంతపోయాన్నేను.